రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## కాంగ్రెస్ పార్టీలో చేరిన పట్నం మహేందర్‌రెడ్డి

**దంపతులను కలిసిన కాంగ్రెస్ నాయకులు**

**శంషాబాద్, ఫిబ్రవరి 16. ప్రభాతవార్త** బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి మాజీ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ సునీత మహేందర్‌రెడ్డిలను శంషాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి అభినందించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్, మునిసిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంజయ్‌యాదవ్, టిపిసిసి ఎస్సీ సెల్ ఉపాధ్య క్షుడు జల్లపల్లి నరేందర్ వారిని కలిసి అభినందించారు. క్గారెస్ పార్టీబలోపేతం చేయడం కోసం కాంగ్రెస్ పార్టీలో చేరడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.



సునీత మహేందర్‌రెడ్డిలను సన్మానిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

## మూడోసారి మోడీ ప్రధానమంత్రి కావాలని తిమ్మాపూర్‌లో వాల్‌రైటింగ్

**కొత్తూరు, ఫిబ్రవరి 16. ప్రభాతవార్త** ముచ్చటగా మోడోసారి మోడీ సరా ౽ర్ రావాలని మాజీ ఎంపిటిసి అమడా పురం నరసింహగౌడ్ ఆధ్వర్యంలో తిమ్మాపూర్‌లో శుక్రవారం వాల్ రైటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమం కొత్తూరు మున్సిపాలిటీ ఉపాధ్యక్షుడు బొడ్డు జగన్ కార్యదర్శికోస్గి మల్లేష్ కార్యదర్శి ఏనుగు రాఘవేందర్‌రెడ్డి బిజెవైఎం జిల్లా కార్యదర్శి రణదీర్ గౌడ్ సీనియర్ నాయకులు మైలారం రాఘవులు గౌడ్ బూతు అధ్యక్షుడు వడ్ల ప్రభాకరచారి బిజెవైఎం మున్సి పాలిటీ అధ్యక్షుడు మైలారం శ్రీశైలం గౌడ్ రవితేజగౌడ్ తదితరులు పాల్గొన్నారు.





మంత్రి తుమ్మలకు కందిపప్పు గుర్తించి వివరిస్తున్న సుధాకర్

## తాండూరు కందిపప్పు గురించి తెలుసుకున్న మంత్రి తుమ్మల

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి16,ప్రభాతవార్త :** భారత పరిశ్రమల సమాఖ్య(సిఐఐ) భాగస్వామ్యంతో తెలంగాణ ప్రభుత్వం, ప్రొఫెసర్ జయశంకర్ అగ్రి యూనివర్సిటీలో అగ్రీ టెక్ సౌత్ సమ్మిట్,ఎక్స్‌పో యొక్క 4వ ఎడిషన్‌ను 16 నుండి 18 వరకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం హైదరాబాద్‌లో నిర్వహిస్తోంది.దక్షణ భారతదేశంలో వ్యవసాయం,ఫుడ్ ప్రాసెసింగ్ దాని అనుబంధ రంగాలను ప్రోత్సహించడానికి ఒక ప్రత్యేక కార్యక్రమం సందర్భంగా వ్యవసాయ పరిశోధన స్థానం తాండూరు వారు స్టాల్స్‌ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ స్టాల్స్‌ని గౌరవ వ్యవశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సందర్శించారు.ఈ సందర్భంగా ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సుధాకర్ ,తాండూరు కందిపప్పు ప్రాముఖ్యతను తెలియజేస్తూ భౌగోళిక గుర్తింపు తీసుకురావడం జరిగిందని తెలియజేశారు.తద్వారా రైతులు మంచి లాభాలు గడిస్తున్నారని వివరించారు.దిని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు డాక్టర్ .సుధాకర్,వ్యవసాయ,వ్యవసాయ పరిశోధన స్థానం తాండూర్ సిబ్బందిని అభినందించారు.

## పోలీస్ ఫోటోగ్రఫీలో జాయతీ స్థాయి ప్రథమ బహుమతి

**సాధించిన గిర్మాపూర్‌కు చెందిన దేవేందర్ ప్రసాద్**




మెడల్, కప్‌తో దేవేందర్ ప్రసాద్

**మేడ్చల్, ఫిబ్రవరి 16. ప్రభాతవార్త ః** జాతీయ స్థాయి పోలీస్ ఫోటోగ్రఫీ విభాగ పోటీల్లో మేడ్చల్ మున్సిపాలిటీకి చెందిన దేవేందర్ ప్రసాద్ ప్రథమ స్థానంలో నిలిచాడు. మేడ్చల్ జిల్లాలోని మేడ్చల్ మున్సిపల్ పరిధి గిర్మాపూర్ గ్రామానికి చెందిన దేవేందర్ ప్రసాద్ సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో పోలీస్ ఫోటో గ్రాఫర్‌గా విదులు నిర్వర్తిస్తున్నాడు. కాగా ఉత్తర్‌ప్రదేశ్‌లోని లక్నోలో ఈ నెల 12 నుండి 16వ తేదీ వరకు ఆర్‌పీఎఫ్ ఆధ్వర్యంలో 67వ ఆలిండియా పోలీస్ డ్యూటి మీట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి పలు విభాగాల్లో తర్ఫీదు పొందిన పోలీస్ సిబ్బంది పాల్గొనగా వారికి నేరపరిశోధనకు సంబందించి పలు రకాల పరీక్షలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ఫోటో గ్రఫీ విభాగంలో నిర్వహించిన పోటీల్లో నేరపరిశోధనకు సహకరించే విదంగా తీసిన ఫోటోల్లో ప్రతిభ కనబర్చిన దేవేందర్ ప్రసాద్ దేశంలోనే ప్రథమ స్థాయి సాధించాడు. జాయతీ స్థాయి ర్యాంకు సాధించిన ఆయన అధికారుల చేతుల మీదుగా ఆయన ప్రసంసా పత్రం, మెడల్‌తో పాటు కప్‌ను గురువారం అందుకున్నాడు. కాగా తాను పడ్డ కష్టానికి తగిన ఫలితం దక్కిందని, ఉన్నతాధికారుల సహకారంతో పాటు వారు అందించిన శిక్షణతోనె ఈ ర్యాంకు సాధ్యమైందని ఈ సందర్భంగా దేవేందర్ ప్రసాద్ తెలిపాడు. ఈ అవార్డుతో తాను మరింత ఉత్సాహంతో పని చేస్తానని సంతోషం వ్యక్తం చేస్తూ, తనకు ఈ అవార్డు వచ్చేందుకు చేయూతనందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపాడు.

## కన్నులపండువంగా సీతారామచంద్రస్వామి మాస కళ్యాణం

**భక్తులతో కిటకిటలాడిన అమ్మపల్లి దేవాలయం**

**శంషాబాద్, ఫిబ్రవరి 16. ప్రభాతవార్త** శంషాబాద్ మండలంలోని అమ్మపల్లి సితారామచంద్రస్వామి ఆలయం శుక్రవారం భక్తులతో కిటకిటలాడింది. ప్రతి నెల నిర్వహించే సీతారామచంద్రస్వామి మాస కళ్యాణం శుక్రవారం రథసప్తమి సందర్భంగా నిర్వహించారు. రథసప్తమి రోజు మాస కళ్యాణం ఉండడంతో స్వామివారి కళ్యాణాన్ని తిలకించి తరించడానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. దేవాలయంవద్ద తెల్లవారుజాము నుంచి భక్తులు బారులు తీరారు. జెడ్పిటిసి నీరటి తన్విరాజు ముదిరాజ్ బూర్కుంట సతీష్ దంపతులు కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ఆలయ ప్రధాన పూజారి సత్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి కళ్యాణ మహోత్సవం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్నిఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు సందనవ వెల్లి శ్రీనివాస్ నీరటి అశోక్ అడియాల మహేష్ కుమార్ గుండాల విశ్వనాథ్ సా థనిక టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నీరటి శేఖర్ ముదిరాజ్ మాజీ ఉపసర్పంచ్ బూర్కుంట గోపాల్ తదితరులు పాల్గొ న్నారు. సాంప్రదాయబద్ధమైన భాజభజంత్రీలతో స్వామి వారి ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు.



# ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మార్క్..

## చైర్‌పర్సన్‌పై వీగిన అవిశ్వాసం

- కోరం లేకుండా చేయడంలో సక్సెస్ అయిన కాంగ్రెస్
- కట్టుదిట్టమైన భద్రతలనడుమ సమావేశం
- సంతకాలు చేసినవారే డుమ్మా
- సభ్యులందరు గైర్హాజరు

**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్‌పర్సన్ కప్పరి స్రవంతిపై పెట్టిన అవిశ్వాసం వీగిపోయింది. అవిశ్వాసం ప్రకటిస్తూ 17మంది కౌన్సిలర్లు జిల్లా కలెక్టర్‌కు అవిశ్వాస నోటీసులు అందజేసిన విషయం విధితమే. అవిశ్వాసం అందజేసిన వారిలో 15 మంది బిఆర్ఎస్, ఇద్దరు బిజెపి కౌన్సిలర్లు ఉన్నారు. కాగా అవిశ్వాసం పెట్టిన సభ్యుల్లోనుంచి ఒక్కరు కూడ ఈ సమావేశానికి హాజరు కాలేదు. స్థానిక మున్సిపాలిటీ కార్యలయంలో ఆర్డిఓ అనంత రెడ్డి సమక్షంలో శుక్రవారం నిర్వహించిన సమావేశాంలో అవిశ్వాసానికి అవసరమైన కోరం లేకపోవడంతో సమావేశం కొద్ది సేపు వాయిదా వేసి సమయం ఇచ్చారు. అయినా అవిశ్వాసం ప్రవేశపెట్టిన సభ్యుల్లోనుంచి ఒక్కరు కూడ సమావేశానికి హాజరుకాకపోవడంతో సమావేశం రద్దయ్యింది.



సభ్యుల కోసం ఎదిరి చూస్తున్న అధికారులు

**మధ్యాహ్నం వరకు వాయిదా వేసినా..**

ప్రత్యేక అధికారి ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంతరెడ్డి శుక్రవారం ఉదయం 10గంటలకే కార్యాలయానికి చేరుకున్నారు. నోటీసుల్లో పేర్కొన్న ప్రకారం సమావేశం ఉదయం 11గంటలకు నిర్వహించాల్సి ఉండగా సమయానికి ఒక్కరు కూడ సభ్యులు హాజరుకాలేదు. దీంతో మధ్యాహ్నం 12లకు వాయిదా వేసారు. అయినా ఒక్కరు కూడ సభ్యులు హాజరు కాలేదు. సరిపడ సభ్యులు లేకపోవడంతో అవిశ్వాసాం వీగిపోకినట్లు ప్రకటించారు. అంతే కాకుండా మరో సంవత్సరం వరకు చైర్‌పర్సన్‌పై అవిశ్వాసం పెట్టడానికి వీలు ఉండదని తెలిపారు.

**కోరం లేకుండా చేయడంలో సక్సెస్ అయిన కాంగ్రెస్**

అవిశ్వాసం నెగ్గించుకోవాలని బిఆర్ఎస్, బిజెపి సభ్యులు విశ్వప్రయత్నాలు చేసారు. వారికి కాంగ్రెస్ సభ్యులు గట్టి షాక్ ఇచ్చారు. కాంగ్రెస్ సభ్యుల షాక్‌కు బిఆర్ఎస్, బిజెపి సభ్యులు అవిశ్వాస సమావేశానికి ఒక్కరు కూడ హాజరుకాలేదు. ఈ ఆవిశ్వాసం వీగడంలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తన మార్క్‌ను ప్రదర్శించారు. ఎక్స్ అఫిషియో ఓటును నమోదు చేసుకోవడం, అవిశ్వాసం పెట్టిన వారిలో నుంచి ఇద్దరు సభ్యులను తమ వైపు తిప్పుకోవడంలో తన మార్క్‌ను చూపించారని పార్టీ శ్రేణులు అంటున్నారు.

**మొఖం చాటేసిన అవిశ్వాసం పెట్టిన కౌన్సిలర్లు..**

ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్‌పర్సన్ కప్పరి స్రవంతిపై అవిశ్వాసం పెట్టడానికి పార్టీలకు అతీతంగా సంతకాలు చేసి 17 మంది సభ్యులు అవిశ్వాసాన్ని ప్రవేశ పెట్టారు. అవిశ్వాసం పెట్టిన సభ్యుల్లో నుంచి ఇద్దరు సభ్యులు చైర్‌పర్సన్ వర్గానికి మద్దతు తెలుపుతూ వీరి క్యాంపులోకి వచ్చారు. దీంతో అవిశ్వాసం పెట్టిన బిఆర్ఎస్, బిజెపి కౌన్సిలర్లు సంఖ్యాబలం లేకపోవడంతో సమావేశానికి రాకుండా మొఖం చాటేసారు.

**ప్రజలు ఆగ్రహం**

ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తారని వీరికి అధికారం కట్టబెడితే సొంత స్వార్థాలకు పోయి అభివృద్ధిని గాలికి వదిలేసారని ప్రజలు కౌన్సిలర్లపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నెల రోజులుగా మున్సిపాలిటీలోని సమస్యలను, అభివృద్ధిని గాలికి వదిలి క్యాంపుల్లో ఎంజాయ్ చేయడం కోసమ మీకు అధికారం కట్టబెట్టిందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.




హాజరుకాని సభ్యులు.. కాళీగా కుర్చీలు

# హ్యాట్రిక్ జడ్పీ చైర్‌పర్సన్ హస్తంలోకి..

**వికారాబాద్,ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** హ్యాట్రిక్ జడ్పీ చైర్‌పర్సన్ గా పేరొందిన పట్నం సునీతారెడ్డి హస్తం పార్టీలో చేరింది. రెండు పర్యాయాలు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌గా, ఒక సారి వికారాబాద్ జడ్పీ చైర్‌పర్సన్‌గా పట్నం సునీతారెడ్డి గెలుపొందడం జరిగింది. శుక్రవారం సునీతారెడ్డి కాంగ్రెస్‌లో చేరడంతో గులాబీ పార్టీ పెద్దలకు బిగ్ షాక్ ఇచ్చినట్లైంది. సునీతారెడ్డి రాకను పురస్కరించుకుని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి వెల్‌కమ్ సునీతమ్మా.. అంటూ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అంతకు ముందు జడ్పీ చైర్‌పర్సన్ పట్నం సునీతారెడ్డి, కొడుకు రినీష్‌రెడ్డి, ఎమ్మెల్సీ మహేంధర్‌రెడ్డి అభిమా ులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి గాంధీ భవన్ కు భారీ ర్యాలీగా వెళ్లారు. అక్కడ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ దీపాదాస్ మున్షీ పట్నం సునీతారెడ్డి, పట్నం రినీష్ రెడ్డికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం సీఎం ముఖ్య సలహాదారు వేం నరేందర్‌రెడ్డి పట్నం ఫ్యామిలీని వెంటబెట్టుకొని అసెంబ్లీకి తీసుకెళ్లారు. సీఎం చాంబర్ లో సునీతా రెడ్డి, మహేందర్‌రెడ్డి, రినీష్‌రెడ్డిలతో సీఎం ప్రత్యేకంగా భేటి అయ్యారు. మహేందర్ అన్నా.. మీ రూ ఈ రోజే పార్టీలు చేరి ఉంటే బాగుండేదని సీఎం రేవంత్‌రెడ్డి నవ్వుతూ ముచ్చటించారు. అక్కడే ఉన్న రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పట్నం మహేందం రెడ్డి దంపతుల ు ఆప్యాయంగా పలకరించారు. సునీతారెడ్డి మూడు సార్లు వరుసగా జడ్పీ చైర్‌పర్సన్‌గా ఎన్నికవడం ఉమ్మడి రాష్ట్రంలోనే ఒక రికార్డు అని కొనియాడారు.

**వెల్‌కమ్ సునీతమ్మా...అంటూ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన సీఎం రేవంత్‌రెడ్డి**

**కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న వికారాబాద్ జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి**



కాంగ్రెస్ పార్టీలో చేరిన జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డిని అభినందిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

**పట్నం ఇంటి వద్ద కోలాహలం...**

ఉదయం ుంచి హైదరాబాద్ లోని ఎమ్మెల్సీ పట్నం మహేంధర్‌రెడ్డి ఇంటి వద్ద ఎంతో కోలాహలం నెలకొంది. కార్యకర్తలు, అభిమా ులు, నాయకులతో పరిసర ప్రాంతం కోలాహలం మారింది. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నలుమూలల ుంచి నాయకులు భారీగా తరలి వచ్చారు. గాంధీ భవన్ లో ు ఇదే కోలాహలం కనిపించింది. తమ అనుచర వర్గాన్ని త్వరలో నియోజక వర్గాల ఎమ్మెల్యేల సమక్షంలో పార్టీలో చేర్చుకోవాలని పార్టీ పెద్దలు నిర్ణయించడంతో, మిగితా నాయకులెవరు చేరలేదని చైర్‌పర్సన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, నాగార్జున సాగర్ ఎమ్మెల్యే జయ్‌వీర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## పోలీసు అధికారులతో ఎస్పీ కోటిరెడ్డి సమీక్ష సమావేశం



బదిలీపై వెళ్తున్న అధికారులను సన్మానించిన ఎస్పీ కోటిరెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి16,ప్రభాతవార్త :** జిల్లా పోలీస్ అధికా రులతో ఎస్పీ కోటిరెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ....జిల్లాలో ఇటివల బదిలీల సందర్భంగా బదిలీ అయిన డిసిపి అధికారులు,ఇన్స్‌పెక్టర్ అధికారులు ,ఎస్ఐ అధికారులు వెంటనే తమ పోలీస్ స్టేషన్‌ల పరిధిలోని ముఖ్యమైన సమచారాన్ని ,సున్నితమైన అతి సున్నితమైన విషయాలను గురించి తెల్సుకోవాలని ,రౌడీ షీటర్స్,సస్పెక్ట్,ట్రబుల్ మంగర్స్‌ల గుర్తించి తెలుసుకొని శాంతిభద్ర తలను ఎలాంటి విఘతం కల్గకుండా చూడాలని పోలీస్ స్టేషన్ పరిధిలలో ఏదైనా సమస్యలు ఉంటే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకొని రావాలని తెలిపారు.అనంతరం ఎస్పీ పోలీస్ అధికారులతో గత నెల నేరాలకు సంబంధించిన వివరాలను గుర్తించి అడిగి తెలుసుకున్నారు.ఎలాంటి ఫైల్స్ పెండింగ్‌లో పెట్టవద్దు,కేసుల ఆన్‌లైనన అప్లోడ్ నందు ఎలాంటి నిర్లక్ష్యం చేయవద్దుని రౌడి షీటర్స్,సస్పెక్ట్‌లపైన దృష్టి పెట్టాలని రోడ్డు ప్రమాదల నివారణకు ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండి ప్రజలలో అవగాహనలు కల్పించాలని ఎస్పీ తెలిపారు.అనంతరం ఎస్పీ జిల్లా నుండి బదిలీపై వెళ్లి డిఎస్‌పి,ఇన్స్‌పెక్టర్ అధికారులకు శాలువాలు కప్పి ,మేమంటోలు ఇచ్చి సన్మానించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి,డిటిసి అదనపు ఎస్పీ మురళీధర్,పరిగి డిఎస్‌పి కరుణసాగర్ రెడ్డి, వికారాబాద్ డిఎస్‌పీగా బదిలీపైన వెళ్తున్న శేఖర్ గౌడ్,తాండుర్‌కి బది లీపైన వచ్చిన బాలకృష్ణ,జిల్లా సైబర్ సెక్యూరిటీ వింగ్ బదిలీపైన వెళ్తునానన హనుమంత్ రావు,డిఎస్‌పీ ,ఎఆర్ డిఎస్‌పి వీరేష్, ఇన్స్‌పెక్టర్‌లు,తదితరులు పాల్గొన్నారు.

## మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద భూ బాధితుల ఆందోళన

**మా భూములపై పూర్తి హక్కులు కల్గి ఉన్నాం..**
**మాకు న్యాయం చేయండి..రైతుబంధును కొనసాగించాలి**
**జిల్లా కలెక్టర్‌లో, తహసీల్దార్ ఆఫీస్‌లో వినతిపత్రాలు**

**శామీర్‌పేట, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త**

శామీర్‌పేట మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద లాల్‌గడిమలక్‌పేట్ భూ బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం శామీర్‌పేట మండలంలోని లాల్‌గడిమలక్‌పేట్‌లో 2016లో భూములు కొనుగోలు చేసినట్లు మోటేషన్ జరిగినట్లు, తమ భూములకు సంబంధించి ధరణిలో పూర్తి స్థాయిలో ధరణి పట్టాదారు పాసుబుక్కులు అందినట్లు, పూర్తి స్థాయి హక్కులు కల్గి ఉన్నామని భూ బాధితులు కొక్కండ లక్ష్మీపతి, మోటూరి వెంకటేశం, అల్లాడి నాగేశ్, పి.చంద్రశేఖర్‌లు విలేకరులకు భూరికార్డు పత్రాలను వివరించారు. మాతో పాటు మరో ఏడుమంది కలిసి 19ఎకరాల భూమిని వేరువేరుగా కొనుగోలు చేశామని అన్నారు. అయితే ముప్వ రామశేషగిరిరావు అనే అతను మా భూములను తన పేరున చేసుకోవటానికి కుట్రలు పన్నుతు న్నారని భూబాధితులు ఆరోపించారు. అదే విధంగ తాము కొనుగోలు చేసిన భూములను దరణిలో తన పేరు నమోదు కోసం తహసీల్దార్‌కు 40లక్షల రూపాయలు లంచంగ ఎర చూపారని వారు అన్నారు. అయితే దీనిలో నుంచి రూ.10లక్షలు తహసీల్దార్ కోసం డ్రైవర్‌కు ఆయన లంచం ఇస్తూ ఉండగ ఎసిబి అధికారులు వలసన్ని పట్టుకున్నారని అన్నారు. అయితే తాము 2016సంవత్సరంలో 19ఎకరాలు భూమిని 11మందిమి కొంత కొంత భూమిని కొనుగోలు చేసి మోటేషన్ చేసుకున్నట్లు, 2019సంవత్సరంలో ధరణి తెలంగాణ పట్టాదారు పాసుబుక్స్ కూడ మాకు వచ్చినట్లు తెలిపారు. అయితే ఆ తరువాత రైతుబంధు రూపాయలు కూడ వరుసగా 2022వరకు మాకు అందినట్లు ఆ తరువాత రైతుబంధును నిలిపివేశారని అన్నారు. మా భూములు లాక్కోటానికే గత ఏడాది నుంచి కుట్రలు జరుగుతున్నట్లు వారు ఆరోపిస్తూ ఆందోళన వ్యక్తం చేశారు. మా భూమి రికార్డులు మార్చటానికి కుట్రలు జరుగుతున్నట్లు వారు ఆరోపించారు. తాము పూర్తి స్థాయిలో ధరణి పట్టాదారు పాసుబుక్స్ కల్గి ఉన్నామని, రికార్డుకు తామే వస్తున్నామని, కబ్జాలో ఉన్నామని, నిలిపివేసిన రైతుబంధును కూడ ప్రభుత్వం వేయాలని తమకు న్యాయం చేయాలని వారు జిల్లా కలెక్టర్‌ను, ఆర్డీఓను, మండల తహసీల్దార్‌ను కోరుతున్నట్లు వారు పేర్కొన్నారు.



శామీర్‌పేట మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద లాల్‌గడిమలక్‌పేట్ భూబాధితులు ఆందోళన వ్యక్తం చేసిన దృశ్యం



**ఈ నెల 20నుంచి విజయసంకల్ప బస్సుయాత్ర ప్రారంభం**

**కొత్తూరు, ఫిబ్రవరి 16. ప్రభాతవార్త** ఈ నెల 20న మహబూబ్‌నగర్ పార్లమెంట్ మక్తల్ నియోజకవర్గం కృష్ణ నంది నుంచి విజయసంకల్ప బస్సు యాత్ర ప్రారంభం కానుందని మహబూబ్‌నగర్ పార్లమెంట్ కో కన్వీనర్ మాజీ ఎంపిటిసి అముడాపురం నరసింహగౌడ్ చెప్పారు. ఈ యాత్ర విజయవంతం చేయాలని సంకల్పంతో చాయ్‌పే చర్చా సమావేశం తిమ్మాపూర్‌లో శు క్రవారం మహబూబ్‌నగర్ పార్లమెంట్ కో కన్వీనర్ మాజీ ఎంపిటిసి అముడాపురం నరసిం హగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

## దేశవ్యాప్త బంద్‌లో పాల్గొన్న కార్మికులు

**శామీర్‌పేట, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**

దేశవ్యాప్త గ్రామీణ బంద్ సందర్భంగ వివిధ సంఘాల కార్మిక నాయకులు, కార్మికులు, కూలీలు పలువురు పాల్గొని నిరసనలు తెలిపారు. శుక్రవారం శామీర్‌పేట మండల కార్యాలయం వద్ద దేశంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ సిఐటియు, ఐఎఫ్‌టియు, ఏఐటియుసి, ఐఎన్‌టియుసి, బిఆర్‌టియు, పలు కార్మిక సంఘాలు వివిధ రంగాల ఉద్యోగ సంఘాలు, అఖిలభారత ఫెడరేషన్లు, సంయుక్త కిసాన్ మోర్చ రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఐక్యవేధిక-2024 ఫిలుపు మేరకు దేశవ్యాప్త గ్రామీణ బంద్ సందర్భంగ నిరసనగా శామీర్‌పేట మండల కార్యాలయం వద్ద, పక్కనే ఉన్న రాజీవ్‌రహదారిన కొంత సేపు కార్మిక నాయకులు, కార్మికులు, గ్రామపంచాయతీల కార్మికులు, వర్కర్స్, పలువురు పాల్గొని నిరసనలు తెలిపి రోడ్డుపై, ఆ తరువాత రాజీవ్‌రహదారిన బైఠాయించి నిరసన తెలిపారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెన్షన్ 10వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. 4లేబర్ కోడ్స్, విద్యుత్ సవరణ బిల్లు 2022ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అందరికి ఉద్యోగ భద్రత కల్పించాలని కార్మిక నాయకులు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే కార్మికులను ఆదుకోవాలని,కనీస వేతనాలు అమలు చేయటానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ దేశవ్యాప్త గ్రామీణ బంద్ నిరసనలో సిఐటియు జిల్లా కార్యదర్శి జె.చంద్రశేఖర్, మండల సిఐటియు నాయ కులు ఎం. కిష్టప్ప, ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు బి.శివ బాబు, ప్రవీణ్, ఐఎన్‌టియుసి వైస్‌ప్రసిడెంట్ ప్రకా శ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రసాద్‌ముక్కల, బిఆర్‌టియు సంబు ప్రభాకర్, పలువురు నాయకులు, మండల నాయ కులు, కార్మికులు, గ్రామపంచాయతీల కార్మికులు, కూలీలు, పాల్గొన్నారు.



రాజీవ్ రహదారిన బైఠాయించి నిరసనలు తెలుపుతున్న కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు, కూలీల దృశ్యం



సమ్మెలో పాల్గొన్న మున్సిపాలిటీ కార్మికులు

## సమ్మె విజయవంతం

**ఆమనగల్లు, ఫిబ్రవరి16, ప్రభాతవార్త:** దేశవ్యాప్త సమ్మెలో భాగంగా ఆమనగల్లు పట్టణంలో నిర్వహించిన సమ్మె విజయవంతమైంది. వివిధ రంగాల కార్మికులు విధులను బహిష్కరించి సమ్మెలో పాల్గొన్నారు. పట్టణంలో ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించారు. రాజీవ్ చౌరస్తా వద్ద మానవహారం నిర్వహించి తమ నిరసనను తెలిపారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి. మధుసూధన్‌రెడ్డి, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యుడు కానుగుల వెంకటయ్య, గొర్లకాపరుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జల్లెల పెంటయ్య, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పిప్పళ్ళ శివశంకర్, కేవిపిఎస్ జిల్లా నాయకులు దుబ్బ చెన్నయ్య, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు స్వప్న, అంగన్వాడీ యూనియన్ అధ్యక్షురాలు యాదమ్మ, లట్టుపల్లి సంగీత, ఆశవర్కర్స్ యూనియర్ నాయకురాలు బిబి సల్మాలతో కలిసి కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. కార్మికుల హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందని ఆరోపించారు. సమాన పనికి సమాన వేతనం, కనీస వేతనం వంటి డిమాండ్లను వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జ్యోతి, నిర్మల, శిరీష, అంశమ్మ, విజయ్, పద్మ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నూతన కమిషనర్‌కు స్వాగతం



పుష్పగుచ్ఛం అందజేస్తున్న చైర్మన్ రాంపాల్‌నాయక్ పాలకవర్గ బృందం

**ఆమనగల్లు, ఫిబ్రవరి16, ప్రభాతవార్త:** ఆమనగల్లు మున్సిపాలిటీ కమీషనర్‌గా వసంత శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన శ్యాంసుందర్ నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటకు బదిలీపై వెళ్ళడంతో ఆయన స్థానంలో వసంత నూతన కమీషనర్‌గా ప్రభుత్వం నియమించింది. కమీషనర్ హోదాలో కార్యాలయానికి విచ్చేసిన అధికారిణి వసంతకు పాలకవర్గం ఘన స్వాగతం పలికారు. చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్య, కౌన్సిలర్లు చెక్కాల లక్ష్మణ్, తల్లోజు విజయ్‌కృష్ణ, గోరటి జ్యోతినర్సింహ్మా, బైకని యాదమ్మ శ్రీశైలంయాదవ్, విక్రమ్‌రెడ్డిలు కమీషనర్ ఛాంబర్‌లో వసంతను కలుసుకుని పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతించారు. ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు సమన్వయంతో పనిచేయాలని వారు ఆకాక్షించారు.

## కండ్లపల్లి శివారులో భారీ అగ్ని ప్రమాదం

**భయాందోళనలకు గురైన స్థానికులు : మంటలు ఆర్పిన ఫైర్ ఇంజన్లు**



పూడూరు మండలం కండ్లపల్లి శివారులో చెలరేగుతున్న మంటలు

**పూడూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** వికారాబాద్‌జిల్లా పూడూరు మండలం పరిధిలోని కండ్లపల్లి శివారు అటవీప్రాంతం సమీపంలో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. జాతీయ రహదారికి సమీపంలో ఉండడంతో స్థానికులతోపాటు ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. స్థానికుల కథనం ప్రకారం పూడూరు మండలం పరిధిలోని కండ్లపల్లి గ్రామానికి చెందిన అబ్బాస్‌అనే వ్యక్తి తనసొంత భూమిని ప్రైవేటు వ్యక్తులకు లీజుకు ఇచ్చారు. అయితే అక్కడ లీజుకు తీసుకున్న వ్యక్తులు రసాయనిక వ్యర్థాలను (డంపింగ్‌యార్డు)నిలువ ఉంచుతున్నారు. కాగా శుక్రవారం మధ్యాహ్నం సమయంలో ప్రమాదావషత్తు అగ్నిమంటలు చెలరేగి రసాయనిక వ్యర్థాలపై పడడంతో పొగమంటలు భారీఎత్తున చెలరేగాయి. దీంతో పక్కనేఉన్న హైద్రాబాద్, బీజాపూర్ జాతీయ రహదారిపై వెళుతున్న వాహనదారులు పొగమంటలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఒకానొక దశలో అక్కడ ఏమిజరుగుతుందోఎవరికీ అర్థంకాకా ప్రయాణీకులతోపాటు స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. దీంతో స్థానికులు పరిగి, వికారాబాద్ అగ్నిమాపక దళాలకు సమాచారం ఇవ్వగా హుటాహుటీన సంఘలన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పారు. అయితే ఈ అగ్ని ప్రమాదంవల్ల ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తినష్ట జరుగకపోయినా రసాయన వ్యర్థాల(డంపింగ్‌యార్డు)లో మంటలు చెలరేగడంతో చుట్టుపక్కల వ్యవసాయ బావిబోరులకు సరఫరాఅయ్యే విద్యుత్తు వైర్లు కాలిపోయాయి. కండ్లపల్లి శివారులోని మీర్జాపూర్ గ్రామానికి చెందిక ఓ రైతు గులాబీతోట పాక్షికంగా దెబ్బ తింది. ఈ ప్రమాదంవల్ల భయభ్రాంతులకు గురైన స్థానికులు ఫైర్ ఇంజన్ల సహాయంతో మంటల ఆర్పడంతో ఊపిరి పీల్చుకున్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు ఉపాధ్యాయుల సంపూర్ణ మద్దతు

**బొంరాస్‌పేట్, ఫిబ్రవరి16, ప్రభాతవార్త :** ఫిబ్రవరి 16వ తేదిన నిర్వహించిన దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మె భారత్‌బంద్‌కు బొంరాస్‌పేట్ మండల ఉపాధ్యాయులు సంపూర్ణ మద్దతు తెలుపుతూ శుక్రవారం విద్యావనరుల కేంద్రం అవరణలో కేంద్రప్రభుత్వ అప్రజాస్వామిక విధానాలను నిరసిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగిందనిగౌరారం గోపాల్ తెలిపారు. 4లేబర్ కోడ్‌లను రద్దు చేయడం, విద్యుత్ సవరణ చట్టాన్ని రద్దుచేయడం, రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర చెల్లింపు హామీ చట్టం అమలుచేయడం, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం, ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల ఆదాయ పన్ను పరిమితి ఐదు లక్షలకు పెంచాలని సిపిఎస్ విధానంను రద్దు చేయాలనివారు డిమాండ్ చేశారు. యూటీఎఫ్ సంఘం నాయకులు నరేందర్‌గౌడ్, పిఆర్‌టీయు నాయకులు నరేందర్, అలీమొద్దీన్, రహీం, లక్ష్మయ్య, గౌస్, ఖలీల్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

**మనూర్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** మండలంలోని మాయికోడ్ ఎంపియుపిఎస్ పాఠశాలలో విద్యను ఆర్జిస్తున్న విద్యార్థులకు శుక్రవారం యూత్ ఫర్ సేవ, ఎన్‌టిటిడిఎటిప ఆధ్వర్యంలో నోటుపుస్తకాలు, బ్యాగులు, జామెంట్రీ బాక్సులను పంపిణి చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జీవన్ రాథోడ్, ఉపాధ్యాయులు రాజు, యూత్ ఫర్ సేవ, ఎన్‌టిటిడిఎటిప సాఫ్ట్ వేర్ సంస్థ డైరెక్టర్ తిపపరాజు ప్రసాద్, చంద్రశేఖర్ ఆచార్య పాల్గొన్నారు.

# అసెంబ్లీ సమావేశాల్లో కల్వకుర్తి సమస్యలు

**-ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన ఎమ్మెల్యే కసిరెడ్డి**
**-సానుకూలంగా స్పందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**



అసెంబ్లీ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**ఆమనగల్లు, ఫిబ్రవరి16, ప్రభాతవార్త:** అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో శుక్రవారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కల్వకుర్తి నియోజకవర్గ సమస్యలు లేవనెత్తారు. కెఎల్ఐ డి.82 కాలువ, ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సొంత భవనం స్థల నిర్మాణం, ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల స్థాయిపెంపును ప్రస్తావించారు. డి.82 కాలువ అసంపూర్తిగా నిలిచిపోయిందని, కోట్లు వ్యయం చేసినా సాగునీరందించడంలో గత ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. శుక్రవారం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రశ్నోత్తరాల సమయంలో నియోజకవర్గం పరిధిలోని పలు కీలక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. డి.82 కాలువ నిర్మాణం కోసం కేటాయించిన రూ. 178కోట్ల నిధుల్లో దాదాపు 160కోట్లు ఖర్చు చేసినా కాలువ నిర్మాణం ఇంకా అసంపూర్తిగానే మిగిలిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాలువ నిర్మాణం మధ్యలో ఒకరైతుకు సంబంధించిన టేకుచెట్లు ఉన్నాయని, వాటి తొలగింపునకు పరిహారం క్రింద రూ.5లక్షలు కోరగా గత పాలకులు పట్టించుకోకుండా కాలయాపన చేయడంతో కాలువ పనులు అక్కడే ఆగిపోయాయని వివరించారు. డి.82 కాలువ నిర్మాణంలో రైతులు కోల్పోయిన భూములకు పరిహారం ఇవ్వడంలో గత ప్రభుత్వం కొంత తాత్సర్యం చేసిందని, భూములు కోల్పోయిన రైతులకు రావలసిన రూ. 40కోట్ల నిధులను వెంటనే విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

**- ప్రభుత్వ జూనియర్ కళాశాల...**

ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణ స్థల వివాదం నెలకొని కోర్టు పరిధిలోకి వెళ్లింది. దశాబ్దాలు గడిచినా సమస్య తీరలేదు. అక్కడ విద్యా హబ్ ఏర్పాటు చేస్తామని, కోట్ల రూపాయల ఖర్చు చేసి భవన నిర్మాణం చేపడుతుండగా తిరిగి కోర్టు సమస్యతో పనులు ఆగిపోయాయన్నారు. వేరేచోట స్థల సేకరణ చేసినా వెచ్చించిన కోట్ల రూపాయల ప్రజాధనం వృధా అవుతుందని పేర్కొన్నారు. నాలుగు మండలాలకు ముఖ్య కూడలిగా పేరుగాంచిన ఆమనగల్లులో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సొంత భవనం లేక విద్యార్థులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి వెంటనే స్థల సమస్యకు పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కోరారు.

**-100పడకల ఆసుపత్రిని నిర్మించండి....**

ఆమనగల్లు ప్రభుత్వ ఆసుపత్రిని 100పడకలుగా స్థాయి పెంపు చేపట్టి పేదలకు వైద్యం అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. గతంలో ఇదే ఆసుపత్రి 30పడకలుగా సేవలందించిందని, కాలక్రమంలో 10పడకలుగా మారి వైద్యసేవలు అంతంత మాత్రంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. కల్వకుర్తి నియోజకవర్గంలోనే అతి కీలకమైన ఆమనగల్లులో 100పడకల ఆసుపత్రి ఆవశ్యకత ఉందని, స్థాయి పెంపుతో ఆమనగల్లు, కడ్తాల, తలకొండపల్లి, మాడ్గుల తోపాటు సమీప మండలాల ప్రజలకు ప్రయోజనకరంగా ఉంటుందని చెప్పారు. ఎన్నికల ముందు గత ప్రభుత్వం హడావుడిగా 50పడకల ఆసుపత్రి నిర్మాణానికి శంఖుస్థాపన చేసిందని దానిని 100పడకలుగా మార్చి భవనాన్ని వెంటనే నిర్మాణం చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. దీంతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పందించి కల్వకుర్తి సమస్యల పరిష్కారానికి చర్యలు చేడుతామని సభలో వెళ్ళడించారు.

# కేంద్ర బిజేపీ కార్పొరేట్ మతతత్వ విధానాలను ప్రతికటిద్దాం

**మోడీ ప్రభుత్వం వైఫల్యాలపై చార్జి సీటు ప్రకటిద్దాం**
**ఏఐటియూసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కె.రామస్వామి**

**చేవెళ్ల, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** కేంద్ర బిజేపీ ప్రభుత్వం కార్పొరేట్ మతతత్వ విధానాలను ధిక్కరిస్తూ దేశ వ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ బందులో భాగంగా చేవెళ్ల మండల కేంద్రంలో ఏఐటియూసి జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ అధ్యక్షతన కార్మికుల ర్యాలీ సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఏఐటియూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె.రామస్వామి, సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డిజి నర్సింగ్‌రావు, సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య హాజరై మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు పూర్తి అయిన రైతాంగ కార్మిక వర్గ ప్రజల సమస్యలను పరిష్కరించపోగా భారత్ వెలిగిపోతుంది అచ్చేదిన్ హాయిగా విశ్వగురు ఆత్మ నిర్భాన్ భారత్ మేకింగ్ ఇండియా వంటి మోసపూరిత నినాదాలు ఇచ్చిన ఏమి వరగలేదన్నారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతిఏటా నిరుద్యోగ యువతకు రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీ మాట నీటి మూటగా మిగిలిపోయింది నిరుద్యోగం గత 50 సంవత్సరాల గరిష్టస్థాయికి చేరిందన్నారు. శ్రామికుల నిజ వేతనాలు 20శాతం తగ్గిపోయాయన్నారు. అదేవిధంగా నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని రోజురోజుకు ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోతుందని పేదల వాస్తవ ఆదాయం 11 శాతం పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వం ఒకపక్క మతతత్వ విధానాలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలు సహజ వనరులను కార్పొరేట్ల పరం చేస్తుందని కార్మికుల స్వతంత్ర రాకముందే బ్రిటీష్ వారి కాంలో పోరాడి సాదించుకున్న 44 రకాల చట్టాలను బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నాలుగు లేబర్ కోడ్‌లుగా చేసి కార్మికులకు తీవ్రమైన అన్యాయం చేసిందని అదేవిధంగా ఎనిమిది గంటల పని దినాలను నిర్వీర్యం చేసి 12 గంటల పని విధానాన్ని అమలులో ఎక్కువ చేస్తుందని పనిచేసే ప్రతి కార్మికుడికి నెలకు 26వేల జీతం ఇవ్వాలని తెలిపారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు దర కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ఉపాధి హామీ పథకానికి ప్రతి వ్యక్తికి రెండు వందల రోజుల పని రోజువారి వేతనం 600 రూపాయలుగా ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు కూలీ సంఘం అధ్యక్షుడు నాగిరెడ్డి, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్, చేవెళ్ల సిపిఐ మండల కార్యదర్శి ఎం.సత్తిరెడ్డి, మొయినాబాద్, శంకర్‌పల్లి, షాబాద్ మండలాల కార్యదర్శులు శ్రీనివాస్, సుధీర్ జంగయ్య, రఘు నారాయణ, మధు, రుక్కయ్య, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వడ్ల మంజుల, సిఐటీయూ షాబాద్ మండల కన్వీనర్ నరసింహ, శంకర్‌పల్లి మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు రమేష్, జిల్లా కోశాధికారి లక్ష్మి, జిల్లా కమిటి సభ్యురాలు ఉమా స్వప్న, కవిత, కల్పన, ప్రేమలేఖ, రాధా, ప్రవీణా, మీనా, ఆశావర్కర్స్ యూనియన్ ఆశా కార్యకర్తలు గ్రామ పంచాయతి యూనియన్ మొయినాబాద్ మండల కార్యదర్శి సుధాకర్, మండల రైతు సంఘం నాయకులు ఆనందం, యాదగిరి, లలిత, సత్యనారాయణ, యాదమ్మ, సుగుణమ్మ, రమాదేవి, మల్లయ్య, బుచ్చ య్య తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు.



మాజీ సుధీర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరుతున్న వెంకటేశ్‌నాయక్, రవినాయక్

## బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరిక

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడకు చెందిన బీఆర్ఎస్‌పార్టీ నాయకులు శుక్రవారం అధికార కాంగ్రెస్‌పార్టీలో చేరారు. మేడ్చల్ జడ్పీచైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డిల సమక్షంలో వారు కాంగ్రెస్‌లో చేరగా పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ధరావత్ వెంకటేశ్‌నాయక్, ధరావత్ రవినాయక్, ప్రశాంత్‌నాయక్‌లు బీఆర్ఎస్ పార్టీకి గుడ్‌బై చెప్పి కాంగ్రెస్ గూటికి చేరారు. ఈకార్యక్రమంలో చౌదరిగూడ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కట్ట అంజనేయులుగౌడ్, మాజీ వార్డుసభ్యులు రడమల్ల బోజిరెడ్డి, పసులాది నర్సింగ్‌రావు, నాయకులు సిద్దగోని నర్సింహ్మాగౌడ్, పాలడుగు సందీప్‌రెడ్డి, బిలకంటి దావిద్‌రెడ్డి, క్రాంతికుమార్‌లు పాల్గొన్నారు.

## ఫెన్షనర్ల లైఫ్ సర్టిఫికెట్స్ నమోదు

**బొంరాస్‌పేట్, ఫిబ్రవరి16, ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండల వ్యాప్తంగా ఉన్న రిటైడ్ ఉద్యోగులు, ఫెన్షనర్లకు సంబంధించిన లైఫ్ సర్టిఫికేట్ నమోదు కార్యక్రమను రిటైడ్ ఉద్యోగుల సంఘం విశ్రాంత ఉపాధ్యాయులు రాధకృష్ణ బొంరాస్‌పేట్ మండల వ్యాప్తంగా ఉన్న రిటైడ్ ఉద్యోగుల నివాసంకు వెళ్లి వారి నుండి సర్టిఫికేట్లను తీసుకుని ప్రత్యేక యాప్‌లో నమోదు చేయడం జరిగింది. రిటైడ్ ఉద్యోగులు అనేక అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నందున వారి ఇంటి దగ్గరకు వచ్చి వారి యొక్క వివరాలను నమోదు చేయడం జరుగుతుందని, వారి సమస్యల పరిష్కరం కోసం నిరంతరం కృషి చేస్తామని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైడ్ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## స్కీమ్ వర్కర్లను పర్మినెంట్ చేయాలి

**-సిఐటియు జిల్లా నాయకులు రమేష్ గౌడ్**

**మునిపల్లి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** స్కీమ్ వర్కర్లను పర్మినెంట్ చేస్తూ కనీస వేతనం రూ. 26 వేల ఇవ్వాలని సిఐటియు జిల్లా నాయకులు రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని బుదేరా చౌరస్తాలో సిఐ టియు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్లేకార్డులు చేతబూని రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రమేష్‌గౌడ్ మాట్లాడుతూ రోజురోజుకు ధరలు ఆకాశానికి అంటుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మిక వర్గం, రైతాంగం సమస్యలు పరష్కరించడంతో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. స్కీంవర్కర్లు చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పడు తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కుమార్, ఆశావర్కర్ల సంఘం అధ్యక్షురాలు సంగీత, నిర్మల, లలిత, సామిత్రి, మంజుల, జయసుధ, విజయలక్ష్మి, పుణెమ్మె, పెంటమ్మ, వివోఏల సంఘం మండల అధ్యక్షులు మొగులయ్య, లింగమమ్మ, రాణి, స్వప్న, దివాకర్, నాగరాజు, నాగమణి, గ్రామపంచాయతీ వర్కర్ యూనియన్ మండల అధ్య క్షులు విఠల్‌గౌడ్, నర్సింలు, రవి, కృష్ణ, శ్రీనివాస్, లక్ష్మమ్మ, ఆటో యూని యన్, ఉపాధిహామీ కూలీలు, రైతులు కార్మికులు, పాల్గొన్నారు.



తహశీల్దార్ రజనిని సన్మానిస్తున్న టిడిపి నాయకులు

## తహశీల్దార్‌కు టిడిపి నేతల సన్మానం

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన డిఎస్.రజనిని శుక్రవారం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు సన్మానించారు. మండల టిడిపి అధ్యక్షులు వేముల సంజీవగౌడ్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు ఆమెను మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. నాయబ్ తహశీల్దార్ సందీప్‌కుమార్‌రెడ్డిని కలిసి సన్మానించి ప్రభుత్వ, సీలింగ్, అసైనీ భూములను పరిరక్షించాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు సామల జగన్మోహన్‌రెడ్డి, నాయకులు శిష్టా సూర్యానారాయణరావు, పాటి సురేందర్‌రెడ్డి లు పాల్గొన్నారు.

## భారత్ గ్రామీణ బంద్‌లో వామపక్షాల నిరసన




ఘట్‌కేసర్‌లో నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్న సీఐటియు, ఎఐటీయూసీ నాయకులు

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** దేశవ్యాపిత భారత్ గ్రామీణ బంద్‌ను సమ్మెను వామపక్ష నాయకులు ఘట్‌కేసర్ పట్టణంలో శుక్రవారం నిర్వహించారు. సీపీఎం, సీపీఐ, సీఐటీయు, ఏఐటీయూసి నాయకులు నినాదాలు చేస్తూ బస్‌టెర్మినల్ నుంచి ఎదులాబాద్ రోడ్డు, మున్సిపల్ కార్యాలయం మీదుగా రహదారిపై భారీ ప్రదర్శన జరిపారు. బస్‌టెర్మినల్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో సీఐటీయు, ఏఐటీయూసి జిల్లా నాయకులు చింతల యాదయ్య, జయచంద్ర, సబితలో పాల్గొని మాట్లాడారు. దేశంలో పెట్టుబడి కార్పొరేట్ విధానం వచ్చిన తర్వాత కార్మిక, కర్షక, ఉద్యోగులు, ఆర్థిక సంక్షభంలో కూరుకుపోయారని పేర్కొన్నారు. అంగన్‌వాడీ టీచర్లు, గ్రామపంచాయతీ కార్మికులకు నెలనెల జీతాలు రావడం లేదని తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిత్యావసర సరుకుల ధరలను తగ్గించి పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్మిక నాయకులు రామచంద్రం, అశోక్, దాసు, నర్సింహ్మా, సోమయ్య, మల్లేశ్, రాంకుమార్, శ్రీను, ఉపేందర్, అంగన్‌వాడీ టీచర్ సుచరిత, ఆటోయూనియన్ యాదగిరి, మహిళా సంఘం నాగమణి, సునీత, అలివేల, ఎన్‌పిఆర్‌డి నాయకులు చంద్రమోహన్, ఆశావర్కర్స్ పాల్గొన్నారు.



మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్ బిసి మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి అభినందనలు తెలిపిన దృశ్యం

## కుల గణనతో అన్ని వర్గాలకు సమన్యాయం

**నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**

రాష్ట్ర శాసనసభలో బిసి కులగణన బిల్లును ప్రవేశపెట్టి ఆమోదం తెలుపటం పట్ల సిఎం రేవంత్‌రెడ్డిని, బిసి మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్ అభినందనలు తెలియజేశారు. శుక్రవారం సాయంత్రం మేడ్చల్ నియోజకవర్గం నుంచి ఆయన నగరంలో అసెంబ్లీలో సిఎం రేవంత్‌రెడ్డిని, బిసి మంత్రి పొన్నం ప్రభాకర్‌లను కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగ మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్ మాట్లాడుతూ తెలంగాణలోని అన్ని వర్గాలకు సమన్యాయం జరిగే విధంగ రాష్ట్ర ప్రభుత్వం కులగణన బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టి ఆమోదించటం పట్ల సిఎంకు, మంత్రికి శుభాకాంక్షలు తెలియజేశారు. సిఎం రేవంత్‌రెడ్డి కులగణన నిర్ణయాన్ని తీసుకుని శాసనసభలో పెట్టటం చారిత్రాత్మకమని అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా సిఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారని అన్నారు. శాసనసభలో బిల్లు పాస్‌కావటంతో కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు పూర్తి స్థాయి నమ్మకం పెరిగిందన్నారు. ఆయనతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## టిఎన్‌జిఓస్ కోఆపరేటీవ్ ఫోరమ్ మేడ్చల్ జిల్లా డైరీ 2024ను ఆవిష్కరణ

**జిల్లా టిఎన్‌జిఓస్ అధ్యక్షులు రవిప్రకాశ్**



టిఎన్‌జిఓస్ కోఆపరేటీవ్ ఫోరమ్ మేడ్చల్ జిల్లా డైరీ 2024ను ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షులు రవిప్రకాశ్, పాల్గొన్న నాయకులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**

తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ కోఆపరేటీవ్ ఫోరం జిల్లా డైరీ 2024ను జిల్లా ఉద్యోగుల జెఎసి చైర్మన్, జిల్లా టిఎన్‌జిఓస్ అధ్యక్షులు, రాష్ట్ర సహకార అధ్యక్షులు బి.రవిప్రకాశ్ ఆధ్వర్యంలో డైరీ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో టిఎన్‌జిఓస్ జిల్లా కోఆపరేటీవ్ ఫోరం డైరీని ముఖ్య అథితిలుగా జిల్లా సహకార అధికారి కె.రాజేందర్‌రెడ్డి, జిల్లా ఆడిట్ అధికారి నాగలింగాచారిలు విచ్చేసి ఆవిష్కరించారు. ఆయనతో పాటు రాష్ట్ర కార్యవర్గం నాయకులు శ్రీధర్‌గౌడ్, శౌంఠి హరి రాష్ట్ర ఉపాధ్యక్షులు అధ్వర్యంలో డైరీ ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అథితులుగా జిల్లా సహకార అధికారి కె.రాజేందర్‌రెడ్డి, జిల్లా ఆడిట్ అధికారి నాగలింగచారిలు పాల్గొన్నట్లు తెలిపారు. జిల్లా టిఎన్‌జిఓస్ యూనియన్ జిల్లా, యూనిట్స్ నాయకులు భరత్‌కుమార్, శామ్యూల్, గిరికాంత్, శ్రీచాంద్, పారిజాతం, పద్మ, కార్తిక్, శ్రీధర్‌బాబు, రాజవర్దన్, రవిప్రకాశ్, శ్రీకాంత్, డేనియల్, నిర్మలకుమారి, శ్రీదేవి, శ్రీనివాస్, రాంచందర్, రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు సమీక్షా సమావేశం

**-జీఎచ్ఎం హరిలాల్**

**బొంరాస్‌పేట్, ఫిబ్రవరి16, ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బొంరాస్‌పేట్, చౌదర్‌పల్లి కాంప్లెక్స్‌ల పరిధిలో ఉన్న వివిధ పాఠశాలల ఉపాధ్యాయులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు కనీస సామర్థ్యాలైన చదవడం, రాయడం, భాషనైపుణ్యాలు పెంపొందించడంతోపాటు హాజరు శాతంను పెంచాలని సూచించారు. విద్యార్థులకు రుచికరమైన మధ్యాహ్న భోజనంను అందించి టీఎల్‌ఎంలతో భోదించి విద్యార్థుల తల్లిదండ్రులతో ఎస్‌ఎంసీ సమావేశంను నిర్వహించాలన్నారు. ప్రతివిద్యార్థి ప్రగతిపై సమీక్ష నిర్వహించడంతోపాటు బడిబయటి విద్యార్థులను బడిలో చేర్పించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ హరిలాల్, కాంప్లెక్స్ ఉపాధ్యాయులు సీఆర్‌పి సోమ్లనాయక్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎద్దుమైలారంలో విద్యార్థుల స్వయం పాలన

**కంది, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** ఎద్దుమైలారం గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ప్రధానోపాధ్యాయులుగా యండి సోహన్, ఉపా ధ్యాయులుగా ప్రవళిక, శృతి, గౌతమి, వర్షిణి, భూమిక, లక్ష్మీగాయత్రి, సిద్రా, రిదా, సాత్విక్, భూమిక, ప్రణీత్‌రెడ్డి, నందవరణ్, మణికంఠ, నీరజ్, లోకేష్, వరుణ్ కుమార్‌లు ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహించి తోటి విద్యార్థులకు పాఠాలో బోధించారు. ప్రతిభ చాటిన విద్యార్థులకు ఉపాధ్యా యులు అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సి జనార్ధన్, ఉపాధ్యాయులు శ్రీలత, వి పుష్పకళ, పి వినీల తదితరులు పాల్గొన్నారు.

## వేగంగా సాగుతున్న రీ బీటీ రోడ్డు పనులు

**కొల్చారం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** రంగంపేట పరిసర గ్రామ ప్రజల చిరకాల స్వప్నం నెరవేరనుంది. రంగంపేట శివారు నుండి కోనాపూర్, ఏటి గడ్డ మాందాపూర్ వెళ్లే రోడ్డు పైతర జంక్షన్ వరకు చేపడుతున్న రీబీటీ రోడ్డు పనులు వేగవంతంగా శుక్రవారం నుండి సాగుతున్నాయి. రోడ్డు మరమ్మ తుల కోసం గ్రామీణ రహదారుల మరమ్మతు నిధుల నుండి 1 కోటి 80 లక్షలు మంజూరైనట్లు పంచాయతీ రాజ్ ఏఈ ఇర్ఫాన్ హుస్సేన్ తెలిపారు. సుమారు 2.7 కిలోమీటర్ల మేర రోడ్డు పనులు చేపడుతున్నట్లు తెలిపారు. రోడ్డు పనులు పూర్తయి అందుబాటులోకి వస్తే ప్రజల చిరకాల స్వప్నం నెరవేరుతుంది.

## సిఐటియు ఆధ్వర్యంలో రాస్తారోకో

**పాపన్నపేట, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** దేశ వ్యాప్త కార్మిక సమ్మెలో భాగంగా పాపన్నపేటలో సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం రాస్తారోకో నిర్వ హించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి అశోక్ మాట్లా డుతూ కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చి దశాబ్ద కాలం గడుస్తున్నా రైతాంగ, కార్మిక సమస్యలను పరిష్కరించడం లేదన్నారు. కనీస వేతనాన్ని రూ. 26వేల నిర్ణయించాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమం లో సఫరీ, అంగన్‌వాడి, గ్రామ పంచాయితీ కార్మికులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం




ఆర్థిక సాయం అందజేస్తున్న కొట్ల శశివర్ధన్‌రెడ్డి

**కేశంపేట, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మంగలిగూడెం గ్రామానికి చెందిన దిద్దెల శంకరయ్య కుమారుడు శివకుమార్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మరణించాడు. విషయం తెలుసుకున్న కొట్ల శశివర్ధన్‌రెడ్డి శివకుమార్ కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని అందించి తన వంతుగా 10000 వేల రూపాలయలను శివకుమార్ కుటుంబ సభ్యులకు అందజేశారు.

## సమాచార బోర్డుపై మారని అధికారి పేరు

**8 నెలలుగా అదేపేరుతో సమాచారబోర్డు**

**అధికారుల నిర్లక్ష్యమా? లేక అభిమానమా?**




సమాచార బోర్డుపై బదిలీ అయిన అధికారి పేరున్న దృశ్యం

**బషీరాబాద్, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త:** బషీరాబాద్ పోలీస్‌స్టేషన్లో విధులు నిర్వహించి గత సంవత్సరం మే 24న (10 నెలల క్రితం) బదిలీపై వెళ్లిన విద్యాచరన్‌రెడ్డి పేరు పౌరసమాచార బోర్డులో చెరగని గుర్తుగా నిలిచిపోయింది. ఆయన బదిలీ అనంతరం వేణుగోపాల్ గౌడ్ జూన్ 24 నుంచి ఫిబ్రవరి 1 (8నెలలు) వరకు బాధ్యతలు నిర్వహించి ఆయన సైతం బదిలీపై వెళ్లారు. అయన స్థానంలో బషీరాబాద్ ఎస్ఐ రమేష్ 07 జూన్‌లో బాధ్యతలు చేపట్టి వారం రోజులు గడుస్తున్నా పౌరసమాచార అధికారిగా మాత్రం విద్యాచరణ్‌రెడ్డి పేరు దర్శనం ఇస్తుండటం అధికారుల అలసత్వమా? లేక సిబ్బంది గుండెల్లో చెరగని గుర్తుగా ఉండిపోయా రా? అనే సందేహం వ్యక్తం అవుతుంది. పలు ఫిర్యాదులుకై పోలీస్‌స్టేషన్ వస్తున్న ఫిర్యాదు దారులు సమాచార బోర్డు చూసి ముక్కున వేలేసుకుంటున్నారు. ఎనిమిది నెలల క్రితమే బదిలీపై వెళ్లిన అధికారిపేరు తొలగించి ఆ స్థానంలో కొత్తగా వచ్చిన పౌరసమాచార అధికారి పేరుతో బోర్డు ఏర్పాటు చేయకపోవడంతో అధికారుల పనితీరుపై పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు.

## ఘనంగా శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి కళ్యాణోత్సవం



శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి కళ్యాణోత్స వాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

**తలకొండపల్లి, ఫిబ్రవరి 16ప్రభాతవార్త**

తలకొండపల్లి మండల కేంద్రంలోని శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి కళ్యాణోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కళాణాన్ని ప్రకాష్‌దంపతులు, నవీన్‌దంపతులు, మల్లేష్ దంపతులు నిర్వహించారు. ఈకార్యక్రమంలో నిర్వాహకులు యాదయ్య సాయిలు నరసింహా పాండు చెన్నకశవస్వామి భక్త బృందం పాల్గొన్నారు. బండిపాండు దంపతులు అన్నదాన కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ కళ్యాణాన్ని వేదమం త్రాలతో మహేష్ ఆయ్యగారు జరిపించారు.

## జిల్లా అభివృద్ధి పట్నం కుటుంబంతోనే సాధ్యం

**రొంపల్లి ఎంపీటీసీ శ్రీకాంత్ రెడ్డి**



జెడ్పి చైర్‌పర్సన్ సునీతారెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తున్నా ఎంపీటీసి శ్రీకాంత్‌రెడ్డి

**బంట్వారం, ఫిబ్రవరి 16,(ప్రభాత వార్త ) :** ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అన్ని విధాలా అభివృద్ధి చెందాలన్న పట్నం కుటుంబంతోనే సాధ్యమని బంట్వారం మండలం రొంపల్లి ఎంపీటీసీ శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం హైదారాబాద్‌లోని గాంధీ భవన్ లో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి తో పాటు ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... అయితే గత ఎంపీటీసీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుండి ఎంపీటీసీ టికెట్ ఆశించిన, తనకు అప్పటి ఎమ్మెల్యే ఆనంద్ టికెట్ ఇవ్వలేదన్నారు. దీంతో స్వతంత్ర అభ్యార్థిగా పోటీలో దిగి, ఎన్నికల్లో గెలుపొందానన్నారు. అనం తరం బీఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్నారు. నేడు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సునీత రెడ్డి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడంతో ఆమెతో పాటు కాంగ్రెస్ లో చేరామన్నారు. ఏది ఏమైనా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అభియువృద్ధి చెందాలన్నా, మారుమూల గ్రామాలు సైతం మరింత అభివృద్ధి పథంలో నడవాలన్న ఇలాంటి నాయకురాలుతో సాధ్యమని, తాము సైతం అభివృద్ధిని ఆకాంక్షించి ఆమెతోనే తమ ప్రయాణమని చెప్పుకొచ్చారు. ఈయన వెంట మాజీ ఎంపీటీసీ రమేష్ ఉన్నారు.

## 19నుంచి కొందుర్గులో కబడ్డీ పోటీలు

**కొందుర్గు, ఫిబ్రవరి 16, (ప్రభాతవార్త) :** మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకొని శివాజీ యువజన సంఘం ఆద్వర్యంలో ఈనెల 19, 20వ తేదిలలో 10వ ఓపెన్ టు ఆల్ మరియు రూరల్ విబాలకు కబడీనడ పోటీలు నిర్వహిస్తున్నట్లు చత్రపతి శివాజీ యువజన సంఘం అధ్యక్షులు మొద్దు యాదగిరి ఒక ప్రకటనలో తెలిపారు. పరిసర జిల్లాలు, మండలాల్లోని కబడ్డి క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొని క్రీడలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. క్రీడాకారులు ఉచిత భోజనం, వసతి కల్పిస్తామని ఆయన చెప్పారు.




స్వయం పరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు,ఉపాధ్యాయ బృంధం

## పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**కొడంగల్,ఫిబ్రవరి 16ప్రభాతవార్త** కొడంగల్ పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వ యం పరిపాలన దినోత్ స్వాన్ని ఘనంగా జరుపు కున్నారు. స్వయం పరిపాలన దినో త్సవంలో భాగంగా విద్యార్థులే ఉపాధ్యాయు లుగా మారాఇ తోటి విద్యార్థులకు చక్కటి బోధనతో అలరించారు. డీఈఓ, ఎంఈఓ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులుగా విద్యార్థులు వ్యవహ రిస్తు తోటి విద్యార్థులకు పాఠాలను బోధిం చారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో స్వయం పరిపాలన దినోత్సవంలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఎంఈఓ రాంరెడ్డి అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయ బృంధం పాల్గొన్నారు.

## గిరిజనుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

**మున్సిపల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్**



విలేకరులతో మాట్లాడుతున్న గిరిజనే సంఘం నాయకులు

**కొడంగల్,ఫిబ్రవరి 16ప్రభాతవార్త** గిరిజనుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని, అందులో భాగంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో ముఖ్యమ ంత్రి రేవంత్‌రెడ్డి గిరిజనులకు వరాల జల్లు కురిపించారని పేర్కొన్నారు. శుక్రవారం ఆయన స్థానిక ఐబిలో గిరిజన సంఘం నాయకులు సేవాలాల్ సంఘం సభ్యులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. గురువారం కొడంగల్ నియోజకవర్గంలో జరిగిన సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలకు వివిధ గిరిజన తండాల నుంచి తరలివచ్చిన గిరిజన బంజారా సోదరులు విజయవంతం కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమానికి సహకంచిన దాతలు సుభాష్‌నాయక్, దేవులానాయక్‌లకు సేవాలాల్ ఉత్స వ కమిటీ తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్బంగా అద్యక్షులు శివచౌ హాన్, నేవే నాయక్, హనుమంతు నాయక్, చంద్రానాయక్, సంతోష్‌నాయక్, రవినా యక్, దత్తునాయక్, గోపాల్ నాయక్, దేవదాస్ రాథోడ్ తదితరులు ఉన్నారు.

## శ్రీమహలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో రథసప్తమి వేడుకలు



విశేష అలంకరణలతో ఊరేగుతు భక్తులకు దర్శనమిస్తున్న శ్రీవారు

**ఏడు వాహనాలపై శ్రీదేవి,భూదేవి సమేతంగా ఊరేగిన శ్రీవారు**

**కొడంగల్,ఫిబ్రవరి 16ప్రభాతవార్త** పేదల పెన్నిదిగా పేరుగాంచి రెండవ తిరుపతిగా వెలుగొందుతున్న కొడంగల్ శ్రీమహలక్ష్మీ వేంకటేశ్వర స్వామివారి ఆలయ ంలో రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానానికి అనుసంధానంగా కొనసాగుతున్న శ్రీవారి ఆలయంలో రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని తిరుపతి ఆలయంలో మాదిగానే ఆలయంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు శ్రీదేవి, భూదేవి సమేతంగా శ్రీవేంకటేశ్వర స్వామివారు (సప్త) ఏడు వాహనాలపై ఊరేగుతు భక్తుల కు దర్శన భాగ్యం కల్పించారు. ఈ సందర్బంగా టీటీడీ ఆలయ అర్చకులు శ్రీబాలాజీ మాట్లాడుతు రథసప్తమి ఉత్స వాలను ఒకరోజు బ్రహ్మోత్స వం నిర్వహించడం అనవాయితీగా వస్తుందని పేర్కొన్నారు. రథసప్తమి సందర్భంగా ఆలయంలో స్వామి వారికి విశేష అలంకరణలతో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం వేళల్లో వాయిద్యం, సుప్రభాతంతో మొదలుకొని శ్రీవారికి తోమాల సేవ, అర్చన అనంతరం శ్రీవారికి అభిషేక పూజలు నిర్వహించారు. అనంతరం సూర్యప్రభ, చిన్నశేష వాహనం, గరుడ వాహన సేవ, హనుమంత వాహనసేవల అనంతరం మధ్యాహ్నం 12గంటలకు ఉత్స వమూర్తులకు అభిషేక పూజలు నిర్వహించారు. అనంతరం కల్పవృక్ష వాహనసేవ, సాయంత్రం సర్వభూపాల వాహనసేవ, రాత్రి చంద్రప్రభ వాహనంపై బాలాజీమాడ వీధుల్లో శ్రీదేవి, భూదేవి సమేతంగా శ్రీవారు ఊరేగుతు భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఈ సందర్బంగా కొడంగల్‌తో పాటు పరిసర ప్రాంతాలైన తాండూర్, పరిగి, కోస్గీ, మహబుబ్‌నగర్, హైద్రాబాద్ తదితర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలయ ఈఓ బాల్‌రాజ్, ఆలయ ధర్మకర్తలు నందారం శ్రీనివాస్, నందారం రత్నం, నందారం వెంకటక్రిష్ణ, నందారం ప్రశాంత్‌లతో పాటు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం

**చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామెన భీంభరత్.**

**చేవెళ్ల, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేద్దామని చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామెన భీంభరత్ అన్నారు. శుక్రవారం షాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో సర్దార్‌నగర్ గ్రామానికి చెందిన నర్సింలు, మాజీ వార్డు సభ్యులు, గ్రామస్థులు, పెద్ద ఎత్తున్న కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేద్దామన్నారు. ఎన్నికల్లో ఎవరికి అధిష్టానం టికెట్ ఇచ్చిన అభ్యర్థి గెలుపుకు కృషి చేస్తామన్నారు. పార్టీకోసం కష్టపడిన వారికి మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం రేవంత్‌రెడ్డి ఉచిన బస్సు, ఆరోగ్య శ్రీ పథకాలను అమలు చేశారని, త్వరలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకే వంట గ్యాస్ సిలిండర్ల పథకాలను త్వరలోనే ప్రారంభిస్తారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలకు పక్కగా ఆమలు చేస్తామన్నారు. టీపీసీసీ కార్యదర్శి పీసరి సురేందర్‌రెడ్డి, చేవెళ్ల డివిజన్ యూత్ అధ్యక్షుడు పెంటారెడ్డి, ఎంపిటిసిలు కుమ్మరి చెన్నయ్య, అశోక్, నాయకులు రవీందర్, చెన్నయ్య, రాహుల్‌గుప్తా, బాల్‌రాజ్‌గుప్తా, శ్రీను, మాజీ సర్పంచ్‌లు నరేందర్‌రెడ్డి, సత్యనారాయణ, యాదగిరి పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామెన భీంభరత్

# కార్మిక సంఘాల సమ్మె విజయవంతం

**సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన కార్మికుల ర్యాలీ**

**సీపీఐ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం**

**కొడంగల్,ఫిబ్రవరి 16ప్రభాతవార్త** దేశవ్యాప్త కార్మిక సంఘాల సమ్మెలో భాగంగా కొడంగల్‌లో సీఐటీయూ, సీపీఐ పార్టీల అద్వర్యంలో నిర్వహించిన గ్రామీణ బంద్ విజయవంతమైంది. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బుస్స చంద్రయ్య అద్వర్యంలో మిషన్ భగీరథ, పారిశుద్య కారి ్మకులు పట్టణంలో నిరసన ర్యాలీ చేపట్టారు. ప్రధాన రహదారి మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్ యతిరేక విధానాలను నిరసిస్తూ నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పోరేట్ మతతత్వ విధానా లను ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై చార్జ్‌షీట్ ప్రకటిస్తూ మిషన్ భగీరథ, గ్రామపంచాయతీ, మున్సి పల్, ప్రభుత్వ పనిచేసే కార్మికులు, మధ్యాహ్న భోజన కార్మికులు, అంగన్‌వాడీ, ఆశా వర్కర్స్, వ్యవసాయ కూలీలు బంద్‌లో పాల్గొనడం జరిగిందన్నారు. కార్మికులందరిని ప్రభుత్వ ఉద్యోగస్తులుగా గుర్తిస్తు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంతకుముందు సీపీఐ పార్టీ సీనియర్ నాయకులు ఇందనూర్ బషీర్, రైతు సంఘం జిల్లా అద్యక్షులు ఎండీ. మహిముద్, లబ్దుల్ రహీంలు మాట్లాడుతు ప్రభుత్వానికి చిత్తశుద్ది ఉంటే ప్రభు త్వ రంగ సంస్దలను ప్రైవేటీకరించడం అపాలని, నూతన జాతీయవిద్యా విధానం 2020ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా చేయడం విరమించుకోవాలని, అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు రాజు, మోహన్, వెంకటయ్య, రవీందర్ పద్మ, మల్లేష్ యదవ్, రాములు, వెంకటయ్య, మల్లప్ప, శ్రీనివాస్, సీపీఐ మండలాల కార్యదర్శులు శ్యాంసుందర్, మూతుల రాజు, గౌరారం లక్ష్మణ్, ఎర్ర రాజు, ముస్తాఫా తదితరులు పాల్గొన్నారు.



కొడంగల్‌లో ధర్నాలో పాల్గొన్న సీఐటీయూ నాయకులు

**తెలంగాణా రైతు సంఘం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం**

సీపీఐ పార్టీ తెలంగాణా రాష్ట్ర రైతు సంఘం అద్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్బంగా తెలంగాణా రాష్ట్ర రైతు సంఘం జిల్లా నాయకులు గంటి సురేష్ మాట్లాడుతు కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు ఎండగట్టారు. కార్యక్రమంలో నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు జీవనభృతి చెల్లించాలి

**ఆటో యూనియన్ అధ్యక్షుడు కుర్వ హన్మంతు**



మంబాపూర్‌లో రాస్తారోకో నిర్వహిస్తున్న ఆటో డ్రైవర్లు

**పెద్దేముల్, పిబ్రవరి 16, ప్రభాతవార్త:** ఆటో డ్రైవర్లకు ప్రతి నెల జీవనభృతి చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆటో యూనియన్ అధ్యక్షుడు కుర్వ హన్మంతు, కార్యదర్శి నవీన్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట ఆటో యూనియన్ సమ్మె పిలువులో భాగంగా శుక్రవారం పెద్దేముల్ మండలం మంబాపూర్ ప్రదాన చౌరాస్తాలో ఆటో యూనియన్ ప్రతినిధులు, డ్రైవర్లు రాస్తారోకో నిర్వహించి ధర్నా చేపట్టారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తమ ఆటోలలో ఎక్కువగా ప్రయాణించేంది స్త్రీలు మాత్రమేనని, వారికి బస్సులలో ప్రభుత్వం ఉచిత ప్రయాణం కల్పించడంతో తమ పరిస్థితి దారుణంగా మారిందని ఆవేదన వ్యక్తంచేశారు. తాము నెల నెల ఈఎంఐలు చెల్లించాలని, అందుకు తమ ఆటోలో ఎవరు ప్రయాణించక తమ బతుకులు ఆగమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆటోలు నడవక తమ పిల్లలకు చదివించడానికి కష్టతరంగా మారు తోందని, అంతేగాకుండా పూట గడపటానికి కూడా ఇబ్బందులు తప్పడం లేదని వాపోతున్నారు. తమ పరిస్థితి బాగుపడేలా ప్రభుత్వం ఒక్కొ ఆటో డ్రైవరుకు ప్రతి నెల రూ. 15 వేలు జీవనభృతి చెల్లించేలా కృషిచేయాలని విన్నవించారు. ఆటో డ్రైవర్లు అంజాద్, మంగలి పాండు, కుర్వ మల్లప్ప, రూప్‌ఖాన్‌పేట్ నరేష్ పూరి జగన్, కుమ్మరి రవి తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా యెన్కెపల్లిలోని శ్రీ నాగులమ్మ విగ్రహ పున ప్రతిష్టాపన



**మొయినాబాద్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** మొయినాబాద్ మండలం యెన్కెపల్లిలోని శ్రీనాగులమ్మ విగ్రహ పునప్రతిష్టాపన కార్యక్రమం అంగరంగవైభవంగా బుధవారం ఉదయం ఎలగని సత్యనారాయణ ఆధ్వర్యంలో జరగింది. గ్రామ ప్రజలు అంతా తరలివచ్చి అమ్మవారికి మొక్కలు చెల్లించి భక్తిశ్రద్దలతో పూజలు చేశారు. ఈ సందర్బంగా గురువారం హోమం , పూజ, అన్నదానం నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు పంటలు పొలాలు మంచిగా ఉండాలి అంటే గ్రామదేవతలను పూజించాలని అన్నారు. గ్రామంలో ఉన్న వారు సుఖశాంతులతో ఉండాలి అంటే గ్రామ దేవతలకు పూజలు చేసి నైవేద్యం సమర్పించాలని చెప్పారు. నాగులమ్మ విగ్రహ పున ప్రతిష్టాపన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో వచ్చి నాగులమ్మ దేవతకు పూజలు చేసి కొబ్బరికాయ కొట్టారు.

## ఎస్ఎంసీ సభ్యులకు అవగాహన



అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఎంసీ కమిటి సభ్యులు

**మేడ్చల్, ఫిబ్రవరి 16. ప్రభాతవార్త :** మేడ్చల్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అకృతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎస్ఎంసీ ఆధ్వర్యంలో అవగాహన సదుస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని 13 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, 35 ప్రాథమిక పాఠశాలల ఎస్ఎంసీ చైర్మన్‌లు సభ్యులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు అమర్, శశికళ, ఫీల్డ్ ఆఫీసర్లు ప్రభాత్, శివ, పృద్వి, జ్యోతి, స్వప్న. మహాలక్ష్మీ, నాగలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్‌లో ప్రశాంతంగా భారత గ్రామీణ బంద్

**మేడ్చల్, ఫిబ్రవరి 16. ప్రభాతవార్త :** భారత గ్రామీణ బంద్ పేరుతో నిర్వహించిన సమ్మె కార్యక్రమం మేడ్చల్ ప్రశాంతంగా జరిగింది. కార్యక్రమంలో భాగంగా మేడ్చల్ ఆర్టీసీ డిపో నుండి అంబేద్కర్ విగ్రహం వరకు సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు అశోక్, నాయకులు నరేష్, కొమురయ్య, నర్సింగ్‌రావు, శ్రీలత, పద్మ, వసంత, ప్రేమలత, విజయ, భాగ్యమ్మ, మల్లేష్, ప్రవీణ్, పెంటయ్య, నరేష్ సుధాకర్, లీలమ్మ, నర్సమ్మ, యాదగిరి, అంగన్‌వాడి, ఆశ, మద్యాహ్న భోజన, గ్రామ పంచాయతీ, మున్సిపల్, ప్రైవేట్ పరిశ్రమల కార్మికులు పాల్గొన్నారు.




మేడ్చల్‌లో సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మె ర్యాలీ

## కాంగ్రెస్ పార్టీలో చేరిన వనం లక్ష్మికాంత్‌రెడ్డి



మంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న వనం లక్ష్మికాంత్‌రెడ్డి

**చేవెళ్ల, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, చేవెళ్ల నియోజకవర్గం బీఆర్ఎస్ మాజీ యూత్ అధ్యక్షులు వనం లక్ష్మికాంత్‌రెడ్డి కారు దిగి హస్తం గూటికి చేరారు. శుక్రవారం గాంధీ భవన్‌లో వికారాబాద్ జడ్పి చైర్ పర్సన్ సునితారెడ్డి, మాజీ మంత్రి మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జి దీపాదాస్ మున్షి, రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ప్రముఖుల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డి

**నాపరాతి, సుద్దపై రాయల్టీ తగ్గించాలని విజ్ఞప్తి**



అసెంబ్లీలో సమస్యలపై ప్రస్తావిస్తున్న ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డి

**తాండూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గ సమస్యలపై ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డి అసెంబ్లీలో తన గళం వినిపించారు. దేశ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన నాపరాతి, సుద్ద ఖనిజ సంపదపై రాయల్టీ తగ్గించి వ్యాపారులకు ఊరట కల్పించాలని కోరారు. తెలంగాణ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డి శుక్రవారం మొదటిసారి తాండూరు సమస్యలపై ప్రస్తావించారు. తాండూరు పరిసర ప్రాంతాల్లో విస్తారమైన ఖనిజ సంపద ఉందని, ఇక్కడ లభించే నాపరాయి, సుద్దతో అనుసంధానంగా చాలా పరిశ్రమలు కొనసాగుతున్నాయని తెలిపారు. సుమారు 15వేల మంది వరకు యజమానులు, కార్మికులు ఉపాధి పొందుతున్నారని అన్నారు. అయితే, నాపరాతి రాయల్టీ విషయంలో వ్యాపారులు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కర్ణాటకలో రాయల్టీ తక్కువ ఉండటంతో.. తెలంగాణ సరిహద్దులోని నాపరాతి వ్యాపారులు ఎక్కువ మొత్తంలో ఉన్న రాయల్టీ చెల్లించలేక భారంగా మారిందని అన్నారు. అదేవిదంగా పెద్దెముల్ మండలంలోని సుద్ద గనుల విషయంలో లీజు అనుమతులు పొందే విషయంలో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ విషయంపై ప్రభుత్వం దృష్టి సారించి రాయల్టీ, గనుల లీజు విషయంలో వ్యాపారస్తులకు, కార్మికులకు అండగా ఉండాల్సిన అవసరం ఉదని సభా దృష్టికి తీసుకువెళ్లారు. అదేవిదంగా తాండూరు నియోజకవర్గంలో ప్రధాన ప్రాజెక్టులు కోట్‌పల్లి, జుంటుపల్లి ప్రాజెక్టుల అధునీకరణకు సహాకారం అందించాలని కోరారు. అంతేకాకుండా తాండూరులో నర్సింగ్ కాలేజీ, ఐటీఐ కాలేజీలలో మౌళిక సదుపాయాలు కల్పించేలా నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. బషీరాబాద్ మండలంలో జీకే పరిమితమైన ప్రభుత్వ కళాశాల విషయంలో చోరవ చూపి అధ్యాపకులు, మౌళిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ముఖ్యంగా తాండూరులో దేశవ్యాప్తంగా జీఐ గుర్తింపు పొందిన కంది పంట రైతులకు మేలు జరగాలంటే కంది బోర్డు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యలపై రాష్ట్ర ఆర్అండ్‌బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. తాండూరు నియోజకవర్గంలో చాలా సమస్యలు ఉన్నాయని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి దశల వారిగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మంత్రి హామి ఇచ్చారు.

## తాండూరు డిఎస్పీగా బాలకృష్ణారెడ్డి బ్యాధతలు

**తాండూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** తాండూరు సబ్‌డివిజన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తనవంతు కృషి చేస్తానని తాండూరు డిఎస్పీ బాలకృష్ణారెడ్డి అన్నారు. ఇక్కడ పనిచేసిన డిఎస్పీ శేఖర్‌గౌడ్ నుంచి శుక్రవారం నూతన డిఎస్పీగా బాలకృష్ణారెడ్డి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తాండూరు సబ్‌డివిజన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని అన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తామని తెలిపారు. మరోవైపు తాండూరు డిఎస్పీగా పనిచేసిన శేఖర్‌గౌడ్ డిజిపి కార్యాలయంలో రిపోర్టు చేయనున్నట్లు తెలిసింది.



డిఎస్పీగా బాధ్యతలు స్వీకరిస్తున్న బాలకృష్ణారెడ్డి

